

కోహీర్: కోహీర్‌లో ఆదర్శ పోలింగ్ స్టేషన్


కోహీర్: గురుజువాడలో ఓటేందుకు సిద్ధంగా ఓటర్లు


జహీరాబాద్: సజ్జారావుపేటతండాలో..


న్యాల్‌కల్: గంగ్వార్‌లో ఓటరును తీసుకెళ్తున్న సిబ్బంది

# ఉత్సాహంగా ఓటేశారు

**జహీరాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు భద్రత ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటలకు 9.99 శాతం పోలింగ్ నమోదైంది. 11 గంటలకు 23 శాతం, ఒంటి గంటకు 38.44 శాతం పోలింగ్ నమోయింది. 3 గంటలకు 59 శాతం, 5 గంటలకు 79. 84 శాతం పోలింగ్ నమోదైంది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఝరాసంగంలో కుటుంబ సభ్యులతో కలసి ఓటు వేశారు.**

**- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 30**


కోహీర్: రాజనెల్లిలో..


న్యాల్‌కల్: ఎన్నికల సరళిపై బీఆర్ఎస్ నేతల చర్చ చర్చ


జహీరాబాద్: మొగుడంపల్లి మండలం గోటిగార్‌పల్లిలో క్యూలో మహిళా ఓటర్లు


జహీరాబాద్: కొత్తర్(బి) గ్రామంలో క్యూలైన్‌లో మహిళా ఓటర్లు


న్యాల్‌కల్: హుస్సేల్లిలో..


జహీరాబాద్: గోటిగార్‌పల్లిలో క్యూలో పురుషులు


ఝరాసంగం: శ్రీకేతకీలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు


కోహీర్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి

# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

న్యాల్‌కల్, నవంబర్ 30: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారం చేపడుతుందని, జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విజయం సాధించడం ఖాయమని ఉమ్మడి జిల్లా సహకారం సంఘం చైర్మన్ ఈదులపల్లి శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం మండలంలోని ముంగి, న్యాల్‌కల్, డప్పూర్, చినిగేపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఎన్నికల సరళి గురించి స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. వారి మాయమాటలను ప్రజలెవ్వరూ నమ్మలేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు స్వచ్ఛందంగా ప్రజలు భారీగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో గంట గంటకూ పోలింగ్ శాతం పెరిగిందని, ఇది బీఆర్ఎస్‌కు అనుకులంగా మారిందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గాల్లో ప్రజల దీవెనలతో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవికుమార్, మండల నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, వెంకట్, సత్యనారాయణ, సంజీవ్, శివరాజ్, ఎల్లారెడ్డి, శేఖర్, దీపక్, రవిగౌడ్, రవి, అర్జున్, సర్పంచ్ శివశంకరయ్య స్వామి, ఉప సర్పంచ్ అశోక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా సహకారం సంఘం చైర్మన్ శివకుమార్

# సిద్ధివినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు

న్యాల్‌కల్, నవంబర్ 30: స్వయంభూవుగా వెలిసిన మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక ఆలయం భక్తులతో సందడిగా మారింది. సంకష్టహర చతుర్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆలయంలో అర్చకుల మంత్రోచ్ఛారణలు.. భోలో సిద్ధివినాయక మహారాజ్‌కీ జై అంటూ భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, గణేశ హోమం, హారతి తదితర పూజలు నిర్వహించారు. సంకష్టహర చతుర్థి వేడుకల సందర్భంగా జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలను నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో సిద్ధి, బుద్ధి సమేత వినాయకుడి కల్యాణోత్సవం కనులపండువగా సాగింది. మండలంలోని హద్నూర్ వరసిద్ధి వినాయక ఆలయం, చీకుర్తి గ్రామంలోని సిద్ధివినాయక ఆలయంలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.


సిద్ధివినాయక స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు